


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

ఆదివారం, 25 మే 2025

పేజీలు 8




## 100 అడుగుల జాతీయ జెండాతో
# బెలుగుప్పలో తిరంగా ర్యాలీ

**పాకిస్థాన్ మన దేశంలోకి వచ్చి కొడితే, మనం వారి ఇళ్లలోకి వెళ్లి కొడతాం. ఉమ్మడి జిల్లా అభినవ భగత్ సింగ్ అగ్నివీర్ మురళి నాయక్ జేజేలు. మన దేశాభివృద్ధిని చూసి ఓర్వలేకే పాకిస్థాన్ ఉగ్రవాదులతో దాడులు చేయిస్తోంది. దేశ విభజన జరిగిన నాటి నుంచి ప్రశాంతత లేకుండా చేస్తోంది. శాంతివచనాలు వారికి పనికి రావు, ఇక పాకిస్థాన్ ఆటలు సాగవు. క్లిష్ట పరిస్థితుల్లో మనమంతా సైన్యానికి మేమున్నామన్న ధైర్యం ఇవ్వాలి..**



## పాల్గొన్న అధికారులు కూటమి నాయకులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** దేశ ప్రజలందరి తరుపున భారత సైన్యానికి సెల్యూట్ చేశారు. భారత దేశ అభివృద్ధిని చూసి ఓర్వలేకే పాకిస్థాన్ ఉగ్రవాదులను పెంచి పోషించి దాడులకు పాల్పడుతోందని కూటమి నాయకులు పేర్కొన్నారు. 1947లో దేశ విభజన జరిగిన నాటి నుంచి దేశం ఏనాడు ప్రశాంతత చూసింది లేదన్నారు. శాంతి, శాంతి అంటూ వల్లించే శాంతి వచనాలు వారికి పని చేయవన్నారు. ఇప్పటి వరకు శాంతి, సహనం అంటూ భారత ప్రభుత్వం జవాన్ల చేతులు కట్టేశారు అని పేర్కొన్నారు. ఇక పాకిస్థాన్ ఆటలు సాగవన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయానికి మద్దతుగా బెలుగుప్పలో 100 అడుగుల జాతీయ జెండాను పట్టుకుని జై జవాన్, ఉగ్రవాదం నశించాలి అను నినాదిస్తూ నిర్వహించిన విజయ తిరంగా ర్యాలీలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలసి పాల్గొన్నారు. జెండా చేతబూని రెపరెపలాడిస్తూ నడిచారు. ఆద్యంతం జాతీయ భావం వెల్లివిరియగా, మండల ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొని భారత సైన్యం తాలూకు శౌర్యాన్ని కీర్తించారు. నినదిస్తూ ర్యాలీ నిర్వహించారు. దేశ విభజన జరిగిన నాటి నుంచి మనం ఏనాడు ప్రశాంతత చూడలేదు. కసబ్ లాంటి తీవ్రవాదులు దేశంలోకి చొరబడి 72 గంటల పాటు ఎలాంటి దాడులు చేశారో చూశాం. ముంబయి పేలుళ్ల, కోయంబత్తూరు పేలుళ్ల, గోకుల్ చాట్ పేలుళ్ల, జామా మసీదు పేలుళ్ల, లుంబనీపార్కు పేలుళ్ల వీటన్నింటి వెనుక పాకిస్థాన్ హస్తం ఉంది. మనం హాయిగా కూర్చుని మాట్లాడుతున్నామంటే అది సరిహద్దుల్లో మన సైనికులు ఉన్నారన్న ధైర్యమే. అదే సరిహద్దు రాష్ట్రాలు అయిన జమ్మూ కశ్మీర్, రాజస్థాన్, హర్యానా, అక్కడ ఇంత ప్రశాంతత అక్కడ ఉండదు. మన దేశానికి మనం చేయగలిగింది ఒకటే. సైన్యానికి మనం అండగా ఉన్నాం అని ధైర్యం చెప్పడమే. దేశం లోపల ఉన్న సూడో సెక్యులరిస్టులు, సెక్యులరిజం ముసుగులో దేశ సైన్యాన్ని బలహీనపరిచే విధంగాగాని, కించపరిచే విధంగా గాని వ్యాఖ్యలు చేస్తే, ఆ వ్యాఖ్యలు చేసిన వారు ఏ స్థాయి వ్యక్తులైనా వారికి బలమైన జవాబుచెప్పడం మనందరి కర్తవ్యం. మన సైన్యం కోసం మనం బలంగా నిలబడాలి.

మిగతా 3లో



### గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు
# చట్టరీత్యా నేరం..
### జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** గర్భస్థ,పిండ లింగనిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని, అటువంటి పరీక్షలు చేసిన వారికి చేయించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ హెచ్చరించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో లింగ నిర్ధారణ నిషేధ చట్టం-1994 అమలుపై జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ సలహా కమిటీ సమావేశాన్ని అడ్వైజరీ కమిటీ సభ్యులు ( హిందూపురం) అదనపు జిల్లా జడ్జి కె.శైలజాతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ మాట్లాడుతూ గర్భస్థ శిశువును కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, మహిళావృద్ధి, శిశు సంక్షేమశాఖ,మెప్మా, మునిసిపల్, రెవిన్యూ, పోలీస్ అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసీపీఎన్‌డిటి) చట్టం అమలుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. పీసి.పీఎన్ డిటి చట్టం అమలు తీరు, స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ రెన్యూవల్,

మిగతా 2లో



### మోడల్ డీఎస్సీ నిర్వహించడం
# హర్షనీయం..
### అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ..

**ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ మోడల్ డీఎస్సీకి పెద్ద ఎత్తున హాజరైన డీఎస్సీ అభ్యర్థులు**

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మోడల్ డీఎస్సీ పరీక్షను అనంతపురం జిల్లాలోని ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజ్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మోడల్ డీఎస్సీ నిర్వహించడం చాలా గొప్ప విషయమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి సంతకమైన మెగా డీఎస్సీ 16 వేల పైచిలుకు ఉపాధ్యాయ ఉద్యోగాలను నోటిఫికేషన్ ఇవ్వడం ద్వారా నిరుద్యోగులల పాలిట వరంలా మారింది దీనికి అనుసంధానంగా అనంతపురం జిల్లాలోని సర్వేపల్లి రాధాకృష్ణ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్

మిగతా 3లో



## వైభవంగా
## శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకి సేవ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువజామునే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృత అభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి

మిగతా 3లో




### అపరిశుభ్రతకు నిలయం
# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

**స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి తూట్లు**

**కేవలం ఫోటోలు ఒక ఫోజులు మాత్రమే తెలుసు**

**నిత్యం పర్యవేక్షణ గాలికి**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి తూట్లు పడుతున్నారు. అధికారులకు చిత్తశుద్ధి లేక కేవలం ఫోటోలకు ఫోజులు అందించడం మాత్రమే వారి వంతుగా మారింది. నిత్యం పర్యవేక్షిస్తున్న కేవలం తూతో మంత్రంగానే వారి వ్యవహారం ఉండడంతో ఈ విషయం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ప్రధానంగా ఆసుపత్రి వెనక ఇటీవల గుజిరి సామాగ్రిని సంబంధిత వారికి అప్పగించారు. వారు తమకు కావలసిన వాటిని మొత్తం ఎత్తుకెళ్లారు. కానీ వాటిలో భాగంగా అధికారులు కనీస అవగాహన లేకుండా ఆసుపత్రికి అవసరమైన వాటిని కూడా ఏకంగా సదరు కాంట్రాక్టర్కు అందజేయడంతో అతను వాటిలో ఉపయోగపడే వాటిని కూడా ఇలా చెత్త కుప్పకు వేశారు. ప్రభుత్వ సొమ్ము కావడంతో అధికారుల పర్యవేక్షణ కూడా దయనీయంగా మారడం నేపథ్యంలో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. పర్యవేక్షించాల్సిన

మిగతా 04

## గుంతకల్లు -తుముకూరు ప్యాసింజర్ సోమలాపురంలో గంటసేపు నిలిపివేత

### దున్నపోతు ట్రైన్ కింద పడడంతో నిలిపివేసిన పైలట్



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** ఓ దున్నపోతు ట్రైన్ కింద పడడంతో గంట సేపు దాన్ని తీయ డానికి ట్రైన్ నిలిపివేసిన పైలట్... వివరాల్లోకి వెళితే హీరేహాళ్ మం డలంలోని సోమలాపురం వంతెన సమీపంలో శనివారం దున్నపోతు ట్రైన్ కింద పడడంతో ట్రైన్ ముందుకు వెనక్కి పోకపోవడంతో అర్థంతరంగా ట్రైన్ ఆగిపోయింది... ఈ రైలు గుంతకల్- తుమకూరు ప్యాసింజర్ ప్రతిరోజు నడుస్తుంది. దున్నపోతు పడడంతో ఆలస్యంగా గంటన్నరసేపు సోమలా పురంలోనే నిలిచిపోయింది దీంతో ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

## భారీగా తిరంగా యాత్ర ర్యాలీ




**గుత్తి, మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల వారు శనివారం ర్యాలీ నిర్వహించారు. గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ రఘునాథరెడ్డి అధ్వర్యంలో కాళాశాల ఉద్యోగులు పట్టణంలోని అనంతపురం రోడ్డు నుండి ఎన్టిఆర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో జై జవాన్ జై కిసాన్, మురళీ నాయక్ అమర్ రహే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత దేశ సత్తా చాటిన సైనికులకు మద్దతుగా ఈ తిరంగా ర్యాలీను నిర్వహించామన్నారు. ఆపరేషన్ సిందూర్ లో మన సైనికుల ధైర్యం మరియు సామర్థ్యం చూశాం. మనం తయారు చేసుకున్న ఆయుధాల సత్తా చూశాం. ఆపరేషన్ సిందూర్ తో ఈరోజు ప్రపంచ దేశాల్లో భారత్ ప్రతిష్ట పెరిగిందని చెప్పారు. ర్యాలీలో గేట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఏఓ ఇంతియాజ్ బాషా, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అలరించిన అరుదైన శాస్త్రీయ సంగీత కచేరి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** విశ్వవిఖ్యాత గాన కళా భూషణ సంగీత సరస్వతి డాక్టర్ కె వాగిష్ కృష్ణ, చెన్నై నుండి వచ్చిన వయోలనిస్టు, మృదంగం హైదరాబాద్ కు చెందిన పెరవలి జై భాస్కర్ శనివారం స్థానిక మంగళంపల్లి బాలమురళీకృష్ణ ఆడిటోరియం త్యాగరాజ సంగీత సభలో నిర్వహించిన అరుదైన శాస్త్రీయ సంగీత కచేరి అలరించింది. కార్యక్రమంలో త్యాగరాజ గాన సభ ఫౌండర్ జ్ఞానేశ్వర్ రావు, అధ్యక్షులు సంపత్ కుమార్, ఉపాధ్యక్షులు హరిశ్చంద్ర రామ్, ఎస్కేయూ పూర్వ రిజిస్ట్రార్, పూర్వ ఈసీ సభ్యులు ఆచార్య సుధాకర్ బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డాక్టర్ వాగిష్ కృష్ణ కచేరి ఆద్యాంతం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం ముఖ్య అతిథులు చేతుల మీదుగా సంగీత సరస్వతి డాక్టర్ వాగిష్ కృష్ణ ను ఘనంగా సన్మానించారు.

## గర్భస్థపిండ లింగ నిర్ధారణ పరీక్షలు
# చట్టరీత్యా నేరం..

▸▸ మొదటి పేజీ తరువాయి

డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలను ఎన్జివోల ప్రతినిధుల సమన్వయంతో సంబందిత అధికారులు ముమ్మరం చేయాలని ఆదేశించారు. జిల్లాలో గుర్తింపు పొందిన స్కానింగ్ సెంటర్లలో ఆల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలను లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్టరీత్యా నేరమని, నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్ లపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు. అలా గేస్కానింగ్ ధరల పట్టికను తప్పనిసరిగా ప్రదర్శించేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. దీనిపై సంబంధిత అదికారులు ముమ్మర తనిఖీలు చేపట్టాలని,తనిఖీలలో ప్రభుత్వ మార్గ దర్శకాలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ఎట్టి పరిస్థితిలోను డాక్టర్ సలహా మేరకే మందులను వేసుకోవాలన్నారు. షాపుల్లో మందులు కొని వేసుకోవడం వల్ల వచ్చే అనర్థాల పై సంబంధిత అధికారులు అవగాహన కార్యక్రమంలో వివరించాలని సూచించారు. అదే విధంగా గ్రామాల్లో ఆర్ఎంపి డాక్టర్ల యొక్క వైద్య చికిత్సపై కూడా సంబంధిత అధికారులు ఆరాతీయాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో లింగ నిష్పత్తి కన్నా తక్కువగా ఉన్న అన్ని మండలాల్లో పటిష్టమైన ప్రణాళిక మరియు గుర్తించిన వివరాల నివేదికలను సంబంధిత అధికారుల లక్ష్య సాధన నివేదికలను ప్రతివారం తనకు సమర్పించాలని డిఎంహెచ్ఓ ను సూచిస్తూ కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా గత కమిటీ సమావేశంలో ఆమోదించిన అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. అలాగే బాలిక సంరక్షణకు గ్రామస్థాయిలో ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీల సిబ్బంధిని బాగస్వామ్యం చేయాలని సూచించారు. 18 సంవత్సరాలు దాటిన బాలికలకు, గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణ స్కానింగ్ పై అవగాహన కల్పించాలని, తరచూ క్షేత్రస్థాయిలో అధికారులు అవగాహన కార్యక్రమాలను పరిశీలించాల న్నారు. లింగ నిర్ధారణ పరీక్షల నిర్వహించిన స్కానింగ్ సెంటర్లను గుర్తించి వాటిని సీజ్ చేయడమే కాకుండా డాక్టర్లపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

**లింగ నిర్ధారణ నిషేధ చట్టం కఠినంగా అమలు చేయాలి..**

అదనపు జిల్లా జడ్జి కే శైలజ.. జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు సరిహద్దు ప్రాంతాల్లో జరగకుండా లింగ నిర్ధారణ పరీక్ష నిషేధ చట్టం కఠినంగా అమలు చేయాలని అదనపు జిల్లా జడ్జి (హిందూపురం) కె. శైలజ సూచించారు. జిల్లాకు సరిహద్దు కర్ణాటక ప్రాంతం ఉన్నందున పక్కజిల్లాలో లింగనిర్ధారణ పరీక్షలు చేయించే అవకాశం ఉందని దీనిపై గట్టి నిఘా ఉంచాలని సూచించారు. ఆరోగ్యశాఖ అధికారులు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పకడ్బందీగా అమలు పరిచేవిధంగా ప్రణాళికను రూపొందించుకోవాలని, అలాగే సరిహద్దులలో నడుస్తున్న స్కానింగ్ సెంటర్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, సరిహద్దు గ్రామాల్లో ఆరోగ్య, విద్య, బాలికల ప్రాధాన్యత గురించి అవగాహన సదస్సులు నిర్వహించే విధంగా చర్యలుతీసుకోవాలని జిల్లా అదనపు జడ్జి సూచించారు. అంతకుముందు వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ డిఎంహెచ్ఓ ను ఉద్దేశించి మాట్లాడుతూ జనన, మరణ ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన నివేదికలు పక్కాగా లేవని, తనకు సమర్పించిన నివేదికలలో సమాచారం అసంపూర్తిగా ఉందని తెలియజేస్తూ కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సమీక్ష చేస్తున్న సమయంలో పూర్తి సమాచారం లేకపోతే ఎలా అని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో ఉన్న ఆసుపత్రులకు సంబంధించిన అవసరమైన అంశాలను వాటికి సంబంధించిన పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు నివేదికల ద్వారా అందించాల్సిన బాధ్యత లేదా అంటూ ప్రశ్నించారు. వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో చేపడుతున్న అనేక అంశాలను నివేదికల ఆధారంగా జిల్లా కేంద్రంలో జరిగే సమావేశానికి హాజరయ్యే సమయంలో పూర్తి సమాచారంతో హాజరు కావాలని సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఎలాంటి సమాచారం లేకుండా సమావేశాలకు హాజరైతే ఇకపై ఉపేక్షించడం జరగదని హెచ్చరించారు.

### డిస్ట్రిబ్యూటరీల ద్వారా సాగునీరు సాధించడానికి
# వైఎస్సార్సీపి శివరాం రెడ్డి, టిడిపి కాలవ శ్రీనివాసులు సమైక్య ఉద్యమానికి కలిసి రావాలి : సిపిఐ నేత జగదీష్

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** హంద్రీనీవా నుండి ఉమ్మడి అనంతపు రం జిల్లాల్లో డిస్ట్రిబ్యూటరీల ద్వారా సాగునీరు సాధించడానికి వైఎస్సార్సీపి శివరాం రెడ్డి, టిడిపి కాలువ శ్రీనివాసులు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుటకు సమైక్య ఉద్యమానికి కలిసి రావాలని సిపిఐ నేత జగదీష్ పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక బిటి పక్కిరప్ప భవన్ నందు పత్రికా విలేకరులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథు లుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ పాల్గొని మాట్లాడుతూ హంద్రీను మా పార్టీ సాధించిందని వైఎస్ఆర్సిపి నేత శివరాంరెడ్డి మరో ప్రక్క టిడిపి నేత కాల్వ శ్రీనివాసులు లేదు లేదు హంద్రీనీవాను మా పార్టీనే సాధించిందని ఒకరినొకరు సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురుకోవడం జరిగిందని, వీరిద్దరూ హంద్రీనీవా కాలువలోని కృష్ణా జలాలను ఉమ్మడి అనంతపురం జిల్లాలో పిల్ల కాలువలు ద్వారా (డిస్ట్రిబ్యూటరీలు) సాగునీరు సాధించడానికి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి ఒక సమైక్య ఉద్యమానికి కలిసి రావాలని కోరుచున్నా మన్నారు. కానీ ఇంతవరకు ఆంధ్రునివా కాలువ ఉద్దేశం నెరవేరలేదు. హంద్రీనీవా కాలువ ఉద్దేశం ఏమిటంటే, దుర్భిక్ష ప్రాంతాలలో అతి తక్కువ వర్షపాతం వచ్చే ప్రాంతాలలో హంద్రీనీవా కాలువను తవ్వి దాని ద్వారా కృష్ణ జిల్లాలు కర్నూలు, అనంతపురం, చిత్తూరు, జిల్లాలలో ఆరు లక్షల ఎకరాలకు తాగునీరు అందించాలని ప్రధాన ఉద్దేశం. కానీ ఇంతవరకు హంద్రీనీవా కాలువ పూర్తిస్థాయిలో సఫలం కాలేదు. అందుకోసమని ఉమ్మడి అనంతపురం జిల్లాలో మూడు లక్షల 50 వేల ఎకరాలకు పంట పొలాలకు సాగు నీరు అందించాలని, దానికి సంబంధించిన డిస్టిబ్యూటర్ల పని ప్రభుత్వాలు మొదలు పెట్టాలి, కానీ ఇంతవరకు ఎక్కడ కూడా మొదలుకాలేదు. అందుకోసం ప్రభుత్వం మీద ఒత్తిడి




పెట్టడానికి ఒక సమైక్య ఉద్యమానికి కాలువ శ్రీనివాసులు, శివరాంరెడ్డి సమైక్య ఉద్యమాన్ని కలిసి రావాలని పిలునిస్తున్నాం. అప్పుడే హంద్రీనీవా కాలువ పూర్తి స్థాయిలో సాఫల్యం అవుతుంది. జిల్లాలో అతి తక్కువ వర్షపాతం వచ్చే ప్రాంతంలో ఒక సమైక్య ఉద్యమం అవసరముంది అందుకోసమే సవాళ్లు, ప్రతి సవాళ్లు, మానుకొని అందరూ చేయి చేయి కలిపి ఒక సమైక్య ఉద్యమం చేపట్టి అనంతపురం సత్యసాయి జిల్లాల ప్రజలకు నీళ్లు అందించే దానికి కృష్ణా జలాలు పంట పొలాలకు తరలించడానికి శ్రీకారం చుట్టాలని అందరూ కలిసి ఉద్యమం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మనవి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి గోవిందు, నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి మహేశ్, పట్టణ కార్యదర్శి గోపీనాథ్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, ప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్షులు ప్రసాద్ పాల్గొనడం జరిగింది.

## పొదిలి వారి ఇంట పెళ్లి సందడి..

### నూతన వధూవరులను ఆశీర్వదించిన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జనసేన పార్టీ నగర అధ్యక్షులు పొదిలి బాబురావు అన్న కుమారుడి వివాహ వేడుక ఘనంగా జరిగింది. శనివారం స్థానిక గుత్తి రోడ్ లోని శ్రీ 7 కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ వివాహ మహోత్సవానికి జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్



టి సి వరుణ్ కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## నిందితులను అరెస్టు చేయాలి

**కదిరిటౌన్, మేజర్ న్యూస్ :** దళిత విద్యార్థి జేమ్స్ పై దాడికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాంప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ నెల 16న కేసు నమోదు చేసినప్పటికీ నేటికీచేయకపోవడం బాధాకరమన్నారు. కొంతమంది అధికారులు ఎస్సీ ఎస్టీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, పోలీస్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి బాధితులకు న్యాయం చేసేలా వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## కౌలు రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులుగా సురేష్, వెంకటేశులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్** : ఉరవకొండ నియోజకవర్గం కౌలు రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా రేణుమాకులపల్లి సురేష్, పెద్ద ముష్టూరు వెంకటేశులను కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య శనివారం తెలిపారు. వీరితోపాటు నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా కార్యవర్గ సభ్యులుగా చిన్న ముస్తూరు శివప్ప పెద్ద ముస్తూరు సీనప్ప మోపిడి సిద్ధార్థ కమిటీ సభ్యులుగా తిమ్మప్ప నారాయణస్వామి మురళి గౌకుంట్ల ధనంజయ తదితరుల ను ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్ష కార్యద ర్శులుగా ఎన్నికైన సురేష్ వెంకటేశులు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కార్యదర్శి హరిబాబు తో పాటు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగారెడ్డి బాల రంగయ్యలకు సహకరించిన జిల్లా నియోజకవర్గ, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతన కౌలు రైతు చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా కేంద్ర ప్రభుత్వంతో సంబం ధం లేకుం డా రాష్ట్ర ప్రభుత్వమే కౌలు రైతులం



దరికీ అన్నదాత సుఖీభవ 20 వేల రూపాయలు అందజేయాలన్నారు. సీసీ కార్డులు ఉన్న కౌలు రైతులందరికీ బ్యాంకులలో పంట రుణాలు ఇవ్వాలని సబ్సిడీతో విత్తనాలు పురుగుల మం దులు అందజేసి కౌలు రైతులను ఆదుకోవాలని అన్నారు. అమలు చేయాలని ముఖ్యంగా ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబ అలను గుర్తించి గ్రామ పంచనామ ఆధారంగా ఆ కుటుంబాలకు 10 లక్షల రూపాయలు అన్నారు. నియోజకవర్గంలోని దేవాల య భూములతో పాటు భూ యజమా నుల వద్ద కౌలుకు చేసే రైతులందరూ ఐకమత్యంతో కలిసి రావాలన్నారు. కౌలు రైతులు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్న 73965 28443, 9618136198 నంబర్లు సంప్రదిస్తే వారికి అందాగా ఉండి ఆ సమస్యల పరిష్కారానికి కౌలు సంఘం ఆధ్వర్యంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

## మోడల్ డీఎస్సీ నిర్వహించడం హర్షనీయం..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ మోడల్ డీఎస్సీని ఏర్పాటు చేసి వచ్చే నెలలో జరిగే డీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల్లో ఒక ధైర్యాన్ని నింపడానికి కోసం ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు. మొదటిసారి డీఎస్సీ పరీక్షను ఎదుర్కొనేవారు ఈ మోడల్ డీఎస్సీ ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ మోడల్ డీఎస్సీ లో పాల్గొన్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సార్ ఎడ్యుకేషన్ సంస్థ వ్యవస్థాపకులు సుంకర రమేష్ మాట్లాడుతూ.. నిరుద్యోగుల పాలిట వరం లాంటి మెగా డీఎస్సీ అభ్యర్థుల్లో ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా మోడల్ డీఎస్సీని నిర్వహించడానికి ఎంతో శ్రమించామని, అనేక పోటీ పరీక్షలైన డీఎస్సీ గ్రూప్స్, కానిస్టేబుల్ లాంటి పరీక్షలకు ప్రశ్నాపత్రాలు తయారుచేసిన వంటి ప్రొఫెసర్ మేధావులచే ఈ మోడల్ క్వశ్చన్ పేపర్ ను తీర్చిదిద్దడం జరిగిందని, అనంతపురం జిల్లాలోని నగరంలోని ఇంటెల్ ఇంజనీరింగ్ కాలేజ్, గుంతకల్ పట్టణంలోని శ్రీశైల భ్రమరాంబిక డిగ్రీ కాలేజ్ నందు రెండు కేంద్రాలను ఏర్పాటు చేసి దాదాపు రెండు వేల మంది మంది పైచిలుకు



అభ్యర్థులు ఈ మోడల్ డీఎస్సీ లో పాల్గొని జయప్రదం చేసినందుకు, ముఖ్యంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి చాందిని, సహాయ కార్యదర్శి జగ్గా రఘు, శ్రీ రాఘవేంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు మల్లికార్జున, కార్యదర్శి శివ ,ట్రెజరర్ రవీంద్ర ఏఎస్ ఎడ్యుకేషన్ అధ్యక్షుడు ఏం.అలీ సాబ్, కే.మహేంద్ర ధోని ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకి సేవ

▸▸ మొదటి పేజీ తరువాయి

దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై కొలువు దీర్చారు. తదుపరి శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని భాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. నరసింహ స్వామివారికి ప్రాకారోత్సవం నిర్వహించి, తదనంతరం ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖ మంటపములో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## 100 అడుగుల జాతీయ జెండాతో బెళుగుప్పలో తిరంగా ర్యాలీ

▸▸ మొదటి పేజీ తరువాయి

మురళీ నాయక్ 23 ఏళ్ళ కుర్రాడు. భారత్ మాతాకీ జై చెప్పారు. దేశభక్తుడు అంటే మురళీ నాయక్ లాంటి వారు. మరణిస్తూ దేశాన్ని కాపాడుతూ సైనికుడిగా పోవాలి అనుకున్నారు. అతని తల్లిదండ్రులకు ఏం చెప్పగలం. దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన మురళీనాయక్ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాము. ప్రధాని నరేంద్ర మోదీ ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియజేస్తున్నాం. మురళీ నాయక్ అమర్ హై అన్నారు. ఈ కార్యక్రమంలో బెళుగుప్ప ఎస్సై శివ, ఎంఈఓ మల్లారెడ్డి, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, తెలుగుదేశం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జనసేన మండల అధ్యక్షులు సుధీర్, బిజెపి మండల అధ్యక్షుడు మధు, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, మూడు పార్టీల నాయకులు, రిటైర్డ్ టీచర్ నాగరాజు, టీచర్లు తిప్పేస్వామి, ధనుంజయ నాయుడు, సుంకన్న, బాలాజీ, రాజు, మనోహర్, శ్రీరాములు, అనిల్, మంగలి ధనుంజయ, రాజేష్, వన్నూరుస్వామి, శివ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధాని అమరావతి పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

### ఉరవకొండ నియోజకవర్గంలో పోలీసు పాలన కొనసాగుతోంది

### విలేకరుల సమావేశంలో మండిపడిన మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి

**ఉరవకొండ, మేజర్ న్యూస్** : ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తోందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. శనివారం పట్టణంలోని వైకాపా కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసారని విమర్శించారు. రాజధాని అమరావతి పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, అమరావతి నిర్మాణానికి రూ.3లక్షల కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధమైనట్లు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక నేతలను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులతో భయపెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉరవకొండ నియోజకవర్గం లో పోలీస్ పాలన కొనసాగుతోందని, అందులో భాగంగానే ఉరవకొండ రూరల్ సీఐ చిన్న గౌస్ పార్టీ నాయకులను భయపెడుతూ స్టేషన్ల చుట్టూ తిప్పుకుంటున్నారని విమర్శించారు. తెదేపాలో చేరితే కేసులు మాఫీ చేయిస్తానని అంతర్గత సమా లోచనలు జరుపుతున్నారని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ముఖ్య నాయకులను టార్గెట్ చేస్తూ పోలీసుల చేత భయాందోళనలకు గురి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఇసుక, మద్యం, పేకాట లాంటి వాటిని ప్రోత్సహిస్తున్నట్లు



విమర్శించారు. జిల్లాలో కూటమి శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు మంత్రి నారా లోకేష్ రెడ్ బుక్ పాలనను పక్కాగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్మన్ బోయ గిరిజన తన వ్యక్తిగత చాంబర్లో మాజీ సీఎం వైఎస్ జగన్ చిత్రపటాన్ని పెట్టుకుంటే నానా రభస చేయడమేమి మండిపడ్డారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే ఐఏఎస్ స్థాయి అధికారులపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసి విచారణ పేరుతో వారిని మానసికంగా దెబ్బతీస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఏడాది కూటమి పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని చెప్పారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఎలాంటి బెదిరింపులకు లొంగకుండా ధైర్యంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వీరన్న, ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, పార్టీ మండల కన్వీనర్ ఎర్రి స్వామి రెడ్డి, మాజీ జెడ్పిటిసి సింగాడి తిప్పయ్య, పార్టీ నాయకులు బసవరాజ్, ఏసీ ఎర్రి స్వామి, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ డీఎస్సీ నిర్వహించడం హర్షనీయం

### రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏపీ మస్తాన్





**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో మోడల్ డీఎస్సీ పరీక్షను గుంతకల్లు పట్టణం శ్రీశైల భ్రమరాంబ డిగ్రీ కాలేజ్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మస్తాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మస్తాన్ మాట్లాడుతూ ఎస్ ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో మోడల్ డీఎస్సీ నిర్వహించడం చాలా గొప్ప విషయమని మెగా డీఎస్సీ 16వేల పైచిలుకు ఉపాధ్యాయ ఉద్యోగాలను నోటిఫికేషన్ ఇవ్వడం ద్వారా నిరుద్యోగుల పాలిట వరంలా మారింది. దీనికి అనుసంధానంగా గుంతకల్లు పట్టణం నందు ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి రాయల్ రంగ ఈ మోడల్ డీఎస్సీని ఏర్పాటు చేసి అభ్యర్థుల్లో ఒక ధైర్యాన్ని నింపడం కోసం ఆయన చేసిన కృషి అలాగే మొదటిసారి డీఎస్సీ పరీక్షను ఎదుర్కొనేవారు. ఈ మోడల్ డీఎస్సీ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ మోడల్ డీఎస్సీ పరీక్షలో పాల్గొన్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఎస్సార్ ఎడ్యుకేషన్ సంస్థ కార్యదర్శి రాయల్ రంగ మాట్లాడుతూ నిరుద్యోగుల పాలిట వరమైన డీఎస్సీ అభ్యర్థుల్లో ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా మోడల్ డీఎస్సీని నిర్వహించడానికి ఎంతో శ్రమించామని, పట్టణంలోని శ్రీశైలం భ్రమరాంబ డిగ్రీ కాలేజ్ నందు ఏర్పాటు చేశామని ఈ మోడల్ డీఎస్సీ నందు పాల్గొని జయప్రదం చేసినందుకు మరి ముఖ్యంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ మస్తాన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : నగరంలోని సూర్య నగర్ రోడ్డులో శనివారం మధ్యాహ్నం జరిగిన ప్రమాదంలో నగరానికి చెందిన మారుతి (32) అనే వ్యక్తి మృతి చెందాడు. సూర్య నగర్ రోడ్డు ల ఉన్న తమ షాపుకు సంబంధించిన రూము వద్ద ఉన్న ఫ్లెక్సీని తొలగించే క్రమంలో ఒక్కసారిగా గాలి రావడంతో ఫ్లెక్సీ చిరిగి పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ పై పడింది. దీంతో ఒక్కసారిగా విద్యుత్ ప్రసరించడంతో అతనికి విద్యుత్ షాక్ తగిలింది. దీంతో అతనినీ హుటా హుటిన నగరంలోని వివిధ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని మార్చురీకి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎఫ్ఎల్ఎన్ ట్రైనింగ్ వాయిదా వేయాలి

### గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివయ్య, రవీంద్రనాథ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : మే 27 వ తేదీ నుంచి ఒకటో తేదీ వరకు ఎఫ్ ఎల్ ఎన్ రెండవ విడత డిఆర్పి, శిక్షణను ఎస్ ఎస్ ఏ వారు ఆయా జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయల బదిలీలు జరుగుతున్న సమయంలో ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమం నిర్యహించడం సబబుకాదు గందరగోళానికి గురి అవుతున్న సమయంలో ఎఫ్ ఎల్ ఎన్ ట్రైనింగ్ ఉంచడం సరైనది కాదు. ఉపాధ్యాయుల దృష్టి అంత బదిలీల పైన ఉండడం వలన శిక్షణా కార్యక్రమానికి న్యాయం చేయలేరు కావున శిక్షణా కార్యక్రమాన్ని వాయిదా వేయవలసిందిగా గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుజ్జల శివయ్య, డెగావత్ రవీంద్రనాథ్ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు. దయచేసి వెంటనే శిక్షణను 27వ తేదీ నుంచి కాకుండా బదిలీల అనంతరం వాయిదా వెయ్యాలని కోరారు.

## తాడిపత్రిలో 26న ప్రజా సమస్యల
# పరిష్కార వేదిక కార్యక్రమం

**తాడిపత్రి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**తాడిపత్రి మేజర్ న్యూస్:** సోమవారం ఈనెల 26వ తేదీన తాడిపత్రిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావా లన్నారు. తాడిపత్రి మండల ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## భవిష్యత్తు సౌర విద్యుత్తుదే..

**ఐటిఐ ప్రిన్సిపాల్ రామమూర్తి**




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** భవిష్యత్తులో విద్యుత్ ఉత్పాదక వనరుల్లో సౌరవిద్యుత్ ప్రథమ స్థానంలో నిలుస్తుందని ఐటిఐ ప్రభుత్వ బాలుర ఐటిఐ ప్రిన్సిపాల్ రామమూర్తి పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక ఐటిఐ లో ప్రధానమంత్రి సూర్య ఘర్, బిజిలి యోజన కార్యక్రమంలో భాగంగా కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇతర వనరులన్నీ ఎప్పుడో ఒకప్పుడు తప్పకుండా నశించిపోతాయని సూర్య శక్తి ప్రపంచం ఉన్నన్ని రోజులు ఉంటుందని కావున సౌర శక్తితో ఉత్పత్తి అయ్యే విద్యుత్తుకు సంబంధిత కోర్సులకు మంచి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఐటిఐ లలోఎలక్ట్రిషియన్, ఎలక్ట్రానిక్స్ కోర్సు చదివిన విద్యార్థులకు దీన్ని ఆడ్ ఆన్ కోర్స్ క్రింద రూఫ్టాప్సోలార్ పివి ఇన్స్టలేషన్, మెయింటెనెన్స్ కోర్సును అందించారు. కోర్సు పూర్తి చేసిన 20 మందిఅభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వం అందించే సర్టిఫికెట్లను అందజేశారు. కోర్సు పూర్తి చేసిన వారిలో 5 మందికిఉద్యోగ నియామక పత్రాలు కూడా అందజేస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్రామాంజనేయులు అధ్యాపకులు రంజిత్ కుమార్ ఉమాదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

## అపరిశుభ్రతకు నిలయం
## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

▸▸ మొదటి పేజీ తరువాయి



అధికారులు కేవలం తమ కార్యాలయాలకే పరిమితం అవుతున్నారు. కొత్త కొత్త క్యాబిన్లను తయారు చేయడం ఆసుపత్రి వ్యవహారాలను గాలికి వదిలే యడం వారికి నిత్య కృత్యంగా మారింది. కనీస అవగాహన లేకపోవ డంతోనే ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి.




# శివ శివ..

**అడ్మిషన్ల ఇన్సెంటివ్ కోటి రూపాయలా..?!!**

**అందుకేనా మహిళామణుల సిగపట్లు...**

**రచ్చకెక్కని ఎస్సార్ విద్యాసంస్థలలో వెలుగు చూడని బాగోతాలెన్నో..**

**నేటి దినపత్రిక సూర్య ఎఫెక్ట్.. జోనల్ ఇన్చార్జ్ ప్రత్యేక సమావేశం**

> **శివ శివ... ఎస్ ఆర్ విద్యాసంస్థలు కర్నూలు నుండి అనంతపురంకు తరలించి ప్రారంభమైన ప్రస్థానం నుండి నాలుగు బ్రాంచులుగా విస్తరించిన ప్రయాణం వరకు ఆ విద్యాసంస్థల్లో జరిగిన వ్యవహారాలన్నిటిని.. పోలీస్ స్టేషన్లో జరిగిన పంచాయతీలను.. ఎడ్యుకేషన్ క్రైమ్ లో ఎస్సార్ విద్యాసంస్థల భాగస్వామ్యమెంత.. ఇవే కాదు ఇంతకు మించిన ఆసక్తికర అంశాలను గతంలో ఈ విద్యాసంస్థల్లో జరిగిన అనేకనేక వ్యవహారాలను, బాగోతాలను "నేటి దినపత్రిక సూర్య" మేజర్ న్యూస్ పాఠకుల ముందుకు కథనాల రూపంలో తీసుకురాబోతోంది.**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

అనంతపురం జిల్లా కేంద్రంలోని ఎస్సార్ విద్యాసంస్థల అడ్మిషన్ల వ్యవహారం పోలీస్ స్టేషన్ల వరకు చేరిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఎస్సార్ విద్యాసంస్థల యాజమాన్యం అనంతపురంలో కూడా తన హవా కొనసాగించాలన్న ఉద్దేశంతో విద్యాసంస్థల ఉద్యోగ సిబ్బందికి టార్గెట్లతోపాటు ఇన్సెంటివ్ లు కూడా ప్రకటించింది. అంతే ఇంకేముంది.. ఒక్కొక్కరు చెలరేగి పోతున్నారు. వాస్తవానికి ఈ విద్యాసంస్థకు దాదాపు 40 మంది వరకు పిఆర్వోలు ఉన్నారు. అయితే.. ఆ జోనల్ ఇంచార్జ్ ఆశీస్సులతో ఓ మహిళా ఉద్యోగిని అడ్మిషన్ల విషయంలో అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నట్లు ఆ విద్యా సంస్థల సిబ్బందే వాపోతున్నారు. పాఠశాల స్థాయి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉన్న ఈ విద్యాసంస్థల్లో వివిధ తరగతులకు సంబంధించి ప్రతి ఏటా దాదాపు 2000 వరకు అడ్మిషన్లు జరుగుతాయి. ఆ క్రమంలో ఐఐటి, జేఈఈ మెయిన్స్, నీట్, ఎంసెట్ వంటి క్యాటగిరీల వారిగా ఫీజుల మొత్తం ఉంటుంది. ఈ విధంగా సాధారణ కేటగిరీకి ఒక్కో అడ్మిషన్ కు రూ. 2000 మొదలు 3000, 5000, 6000 వరకు కూడా సంస్థ యాజమాన్యం ఇన్సెంటివ్ లు ఇస్తోంది. ఈ లెక్కన 2000 అడ్మిషన్లకు ఇన్సెంటివ్ లే రూ. కోటి వరకు అందే అవకాశం ఉండడంతో ఎస్సార్ విద్యాసంస్థల్లో నాణ్యత ప్రమాణాలు, విద్య బోధన వ్యవహారాలు అటునుంచి కమిషన్ లే ప్రాధాన్యత క్రమంగా బోధన, బోధనేతర సిబ్బందితో పాటు పిఆర్ఓ లు కాలికి బలపం కట్టుకొని మరి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తిరుగు తూ అడ్మిషన్లు చేయిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గత వారం పది రోజులుగా అడ్మిషన్ల విషయంలో వాచ్ మెన్ మొదలు పిఆర్ఓ లు, ఫ్యాకల్టీ, ప్రిన్సిపల్స్, ఆ పై స్థాయి బోధనేతర అధికారుల మధ్య తీవ్ర పోటీ నెలకొని వాగ్వివాదానికి దారితీసింది. ఇటీవల శుక్రవారం ఆ వాగ్వివాదం కాస్త మహిళామణుల సిగపట్ల వరకు చేరింది. ఇంకా ఇప్పుడే ఈ తతంగం ముగిసేలా లేదు.

### జోనల్ ఇన్చార్జ్ ప్రత్యేక సమావేశం..

శివ శివ.. ఎస్సార్ విద్యాసంస్థల్లో డిష్యూం డిష్యూం.. శీర్షికన శనివారం నేటి దినపత్రిక సూర్య మేజర్ న్యూస్ లో ప్రచురితమైన కథనానికి ఎస్సార్ విద్యాసంస్థల్లో చలనం వచ్చింది. ఆ విద్యాసంస్థల జోనల్ ఇన్చార్జ్ శనివారం ఉదయం 8:30 గంటలకు విద్యా సంస్థలు బోధన బోధ నేతర సిబ్బంది అందుబాటులో ఉన్న ఫ్యాకల్టీలతో సమావేశం నిర్వహించినట్లు తెలిసింది.



## అప్పుల బాధ తాళలేక యువరైతు ఆత్మహత్య

**అమ్మా ఏడవకే.. నాన్న ఇంక రాడు..**

**కన్నీటితో తల్లి పద్మావతిని ఓదార్చిన మృతుని కుమారుడు చంద్రశేఖర్**





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంకు చెందిన యువరైతు జి. మంజునాథ(44) అప్పులు బాధ అధికమై తీర్చలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటన మూడు రోజుల తర్వాత వెలుగులోకి వచ్చింది. మృతుని భార్య జి పద్మావతి శనివారం ఎస్ఐ శివాకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా వున్నాయి మృతుడు తన బంధువుల భూములు తీసుకొని సాగు చేసేవాడని పంటలు పండక, పంటలకు పెట్టిన పెట్టుబడులు రాక అప్పులు తీర్చే లేక, అప్పులు తీర్చాలని ఉద్దేశంతో పక్కన ఉన్న భూములు మరియు బంధువుల భూములలో మరల పంటలు సాగు చేస్తే ఆ పంటలు కూడా పండక పోవటంతో దాదాపు రూ.30 లక్షల వరకు అప్పులు అవడంతో, ఆ అప్పుల తో పాటు మృతునికి ముగ్గురు కూతుర్లు ఒక కుమారుడు ఉండగా ఒక కూతురికి వివాహము కూడా చేశాడని ఇంకా ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు చదువులు, మరియు అప్పులు ఎలా తీర్చాలో వేదన చెందవాడని, అప్పులు ఎలా తీర్చాలో అప్పులు చాలా ఉన్నాయని, ఈ బాధల కన్నా చావే నయమని ఎన్నోసార్లు భార్యతో బాధపడేవాడని, ఆ బాధతో బుధవారం ఇంటి నుండి బయటకు పోయి ఇంటిసమీపంలో ఉన్న బాత్రూంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారని, శనివారం ఉదయం పక్కింటి వారికి వాసన రావడంతో వెళ్లి చూడగా ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి తన భర్త అని గుర్తించడంతో పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. మృతుడు పనుల మీద బయటకు వెళ్లేవాడని వెళ్తే రెండు, మూడు రోజులకు వచ్చేవాడని, ఆ ఉద్దేశంతో బయట ఊరికి పోయాడని అనుకున్నామని అంతలోనే ఇంత పని అయిందని బాధపడింది. అమ్మ ఏడవకే నాన్న ఇంకా రాడు మృతుని కుమారుడు చంద్రశేఖర్ కన్నీటితో తల్లి పద్మావతిని ఓదార్చడం అక్కడున్న వాళ్ళందరిని కలిచి వేసింది, భర్త మృతి చెందడంతో మాకు దిక్కేవరంట అంటూ భార్య కూతుర్లు బోరున విలపించారు. మృతునికి భార్య పద్మావతి, కూతుర్లు శరణ్య, రోజా, రోహిణి కుమారుడు చంద్రశేఖర్ ఉన్నారన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ తెలిపారు.

## సినీ రంగం పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయం హర్షనీయం...

**సినీ నిర్మాత, జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి**




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సినీ రంగాన్ని తమ కబంధహస్తాల్లో ఉంచుకున్న ఆ నలుగురు ఉడత ఊపులకు ఎవరు భయపడరు. తెలుగు చిత్ర సీమ అంటూ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ కు ఉపముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలపడమే కాకుండా తాజాగా తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలుగు సినీ నిర్మాత, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి అన్నారు. గత ప్రభుత్వం సినిమా రంగం వారిని అగ్రనటులను ఎలా చిత్కరించిందో మరచిపోయి కూటమి ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కడం వారికి మంచిది కాదన్నారు. ఇకపై ప్రభుత్వంతో వ్యక్తిగత చర్చలు ఉండవని, సినిమా సంఘాల ప్రతినిధులే రావాలని.. కూటమి ప్రభుత్వం వ్యక్తులను కాదు సినిమా రంగం అభివృద్ధిని చూస్తుందని ఉప ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వెలువడిన ప్రకటన హర్షణీయమని నిర్మాత కాయగూరల లక్ష్మీపతి అన్నారు.

## మురడి అంజన్నకు ప్రత్యేక పూజలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఈ సందర్భంగా స్వామివారి ఉదయం నుంచి సుప్రభాత సేవతో మొదలుకొని కుంకుమార్చన, ఆకు పూజ, విశేష పుష్పాలంకరణ , మహా మంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, అర్చక సమైక్యమండలి సభ్యుడు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు.. అనంతరం స్వామి వారికీ భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు

## గిరిజన గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లాలోని గొల్లల దొడ్డి గిరిజన గురుకుల బాలుర కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపిసి, సీఈసీ గ్రూపులలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయులు, గొల్లల దొడ్డి గురుకుల కళాశాల ప్రిన్సిపల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులని, ఆసక్తి కలిగిన గిరిజన విద్యార్థులు ప్రవేశ ల కోసం సెల్ నెం: 9885369079, 8978239363, 8341603090కు సంప్రదించాలని తెలిపారు.

## యోగాతో మానసిక ఒత్తిడి దూరం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ యోగాను అలవర్చు కుంటే తద్వారా మాన సిక ఒత్తిడి దూరం అవుతుందని తాహ సిల్దార్ అనంత చారి తెలిపారు. యోగా ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక జడ్పీహెచ్ పాఠశాలలో యోగ, కార్యక్రమంలో శనివారం రెవెన్యూ సిబ్బంది ఇతర అధి కారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ద్వారా ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని అందరూ యోగాను తప్పని సరిగా ప్రతిరోజు జీవితంలో భాగం చేసుకోవాలని తెలి పారు. యోగా వల్ల మానసిక ఒత్తిడి దూరమవుతుందని, ఆరోగ్యం చక్కగా ఉంటుందని తెలిపా రు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## యోగా చేస్తే సమస్యలన్నీ దూరం : ఆర్డీవో



బుక్కపట్నం మేజర్ న్యూస్ : యోగ ఆరోగ్యానికి చాలా మంచిది. దీన్ని చేయ డం వల్ల చాలా సమస్యలు దూరం ప్రతి రోజు యోగా చేస్తే శరీరానికి మనసుకు చాలా మంచిది. ఇది శరీరానికి బలంగా చేయడమే కాకుండా చాలా సమస్యలు దూరం చేస్తాయి యోగాతో మనసుకు ఆనందం కలుగుతుంది ఇది శరీరాన్ని బలంగా చేయడమే కాకుండా అనేక సమస్యలను దూరం చేస్తుంది. అందులో భాగంగానే శనివారం యోగాంధ్ర డేను మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుల ఉన్నత పాఠశాల నందు యోగ కార్యక్రమాన్ని ఆర్డిఓ సువర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మండలం పరిధిలోని ఉద్యోగస్తులు మరియు ప్రజల ఆధ్వర్యంలో యోగాంధ్ర డేని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ తాసిల్దార్ షాబుద్దీన్, ఎంఈఓ గోపాల్ నాయక్, ఎంపీడీవో శ్రీనివాసులు తదితర ఉద్యోగులు , ప్రజలు పాల్గొని యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఆపరేషన్ సింధూర్ జవాన్‌కు ఘన స్వాగతం



తాడిపత్రి మేజర్ న్యూస్: ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తి చేసుకొని జవాన్ పొలిమేర రమాకాంత్ రెడ్డి తన స్వగ్రామం తాడిపత్రి మండల పరిధిలోని పులి పొద్దుటూరు గ్రామానికి శనివారం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు తన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు బ్యాండ్ బాజాలు, బాణసం చాలు తో ఘన స్వాగతం పలికారు. అనంతరం జవాన్ ను ఘనంగా సన్మానించారు.

## నేడు తాడిపత్రిలో ఘనంగా మినీ మహానాడు

### - టిడిపి నాయకుల్లో మహా సందడి

తాడిపత్రి, మేజర్ న్యూస్:పసుపు పండగల భాగంగా తెలుగు దేశం పార్టీలో మహానాడు సందడి మొదలైంది. సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఏటా రాష్ట్రస్థాయిలో మహానాడు ను ఆ పార్టీ ఘనంగా నిర్వహిస్తోంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి నియోజకవర్గ, జిల్లా స్థాయిలో మినీ మహానాడు ఏర్పాటు చేస్తోంది. ఈ సందర్భంగా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కమిటీలు నియామకం జరుగుతోంది. ఈ క్రమంలోనేడు నియోజకవర్గ స్థాయిలో తాడిపత్రి పట్టణంలోని బలిజ కళ్యాణ మండపంలో మినీ మహానాడు కార్యక్రమం జరుగుతుంది. తొలిసారిగా ఇక్కడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

**మినీ మహానాడు ఏర్పాట్లను పరిశీలన**

బలిజ కళ్యాణమండపంలో జరగబోయే మినీ మహానాడు ఏర్పాట్లను టిడిపి నాయకులు ఎస్.వి రవీంద్రారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు క్లాస్ 1 కాంట్రాక్టర్ హరినాథ్ రెడ్డి, వెన్నపూస మల్లికార్జున్ రెడ్డి,తా తిరెడ్డి హరినాథ్ రెడ్డి, కౌన్సిలర్ విజయ్ కుమార్, హరి,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ టీచర్లకు బదిలీ అవకాశం కల్పించాలి

### - జిల్లా విద్యాశాఖ అధికారికి ఎంఈఎఫ్ నాయకుల విజ్ఞప్తి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా ఎస్ జి టీచర్లుగా పని చేస్తూ ఇన్ సర్వీస్ లో ఆన్ డ్యూటీ సౌకర్యంతో బీఈడీ కోర్సు చేస్తున్న ఎస్సీ ,ఎస్టీ ఉపాధ్యాయులకు 2025 టీచర్ల బదిలీ అవకాశాన్ని కల్పించాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య( ఎంఈఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ మాట్లాడుతూ ప్రస్తుత టీచర్ల బదిలీల్లో 2023బి 25 బీఈడీ బ్యాచ్ కి సంబంధించిన ఇన్ సర్వీస్ టీచర్లకు మాత్రమే బదిలీ కోరుకునే అవకాశాన్ని కల్పించారని, 2024-26 బ్యాచ్ కు చెందిన టీచర్లకు కల్పించకపోవడం తీవ్ర అన్యాయమని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో 2016 నుండి గత తొమ్మిది సంవత్సరాలుగా ఎంతోమంది ఎస్ జి టీచర్లు విధులు నిర్వహించి.. ప్రస్తుతం సొంత ప్రాంతాలకు బదిలీ పై వెళ్లాలని ఆలోచనలో ఉన్నారని... ప్రస్తుతం బదిలీ అవకాశం కల్పించకపోవడం వల్ల ఎస్సీ ఎస్టీ టీచర్లకు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఒకవేళ 2025 టీచర్ల బదిలీల కౌన్సిలింగ్ లో ఇన్ సర్వీస్ టీచర్ల స్థానాలను ఖాళీగా చూపిస్తారని, బదిలీ అవకాశం కల్పించరని సమాచారం ముందే ఉంటే... అసలు బీఈడీ కోర్స్ చేసేవాళ్లే కాదని ఎస్ జి టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. 1977 నుంచి గత 40 సంవత్సరాలుగా ఇన్ సర్వీస్ టీచర్లకు కల్పిస్తున్న ఆన్ డ్యూటీ సౌకర్యాన్ని ప్రస్తుత ప్రభుత్వం నీరు కార్చినట్లు అవుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుత టీచర్ల బదిలీలోనే 2024 - 26 బ్యాచ్ ఎస్సీ ,ఎస్టీ టీచర్లకు కూడా తప్పనిసరిగా బదిలీ కోరుకునే అవకాశాన్ని కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జిల్లా ట్రెజరర్ డి.పుల్లన్న, ఇన్ సర్వీస్ బీఈడీ కోర్సు ఎస్సీ, ఎస్టీ టీచర్లు పాల్గొన్నారు.

# సిఐటియు అనుబంధ మున్సిపల్ యూనియన్ నూతన నగర కమిటీ ఎన్నిక



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థలో పనిచేస్తున్న సిఐటియు అనుబంధ మున్సిపల్ యూనియన్ నగర మహాసభ నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రామిరెడ్డి, నగర రెండు కమిటీల అధ్యక్ష కార్యదర్శులు ఎన్టీఆర్. శీనా, వెంకట నారాయణ, గురురాజా, ముర్తుజ, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణ, జిల్లా అధ్యక్షులు ఏటీఎం.నాగరాజు, కోశాధికారి బత్తల. ఆదినారాయణ, హాజరై నూతన మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్షులు గోపాల్, ప్రధాన కార్యదర్శిగా సాకే.తిరుమలేష్, కోశాధికారి లక్ష్మీనరసమ్మ , ఉపాధ్యక్షులు సాకే.లక్ష్మీనారాయణ, కే.నారాయణ, కోనప్ప, హిమంబి, రాఘవేంద్ర ప్రసాద్, సహాయ కార్యదర్శులు బండారు. ఎర్రి స్వామి, శేషేంద్ర కుమార్, పెన్నోబిలెసు, మంత్రి. వరలక్ష్మి, జయరాం, కమిటీ సభ్యులుగా నాగేంద్ర, కుల్లాయప్ప,మరియమ్మ, నాగలక్ష్మి, నల్లప్ప, భవాని, గీతమ్మ, అరుణమ్మ, కళావతి, నాగేంద్ర,నారాయణస్వామి, కుమార్, రవి,రాధమ్మ, హరిప్రసాద్, టీసీ. లక్ష్మీదేవి, పూర్ణమ్మ, ప్రభాకర్,పెద్దన్న లను కార్మికుల సమక్షంలో ఏకాభిప్రాయంతో అందరూ ఎన్నుకోవడం జరిగింది. సిఐటియు నాయకులు రామిరెడ్డి, వెంకటనారాయణ, ముర్తుజా, ఎన్టీఆర్. శీనా మాట్లాడుతూ మున్సిపల్ యూనియన్ పోరాటాలకు సిఐటియు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కార్మికులందరూ పోరాటాలకు సహకరించి తమ హక్కులను సాధించుకోవడానికి కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. మున్సిపల్ యూనియన్ నూతన అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారి మాట్లాడుతూ నూతన కమిటీలో తమకి అధ్యక్ష కార్యద ర్శులుగా కోశాధికారిగా అవకాశం కల్పించినందుకు కార్మికులందరికీ ధన్యవాదాలు తెలియజేసి భవిష్యత్తులో మున్సిపల్ కార్మికుల సమస్యల పోరాటం కోసం జరిగే కార్యక్రమాలకి కార్మికులందరూ విరిగా పాల్గొని జయప్రదం చేయాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో టిడిపి ఎస్సీ కార్యకర్తలను విస్మరిస్తారా?

### - చంద్రబాబు జైల్లో పెడితే తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించిన బండి నాగకు న్యాయం చేయాలి

### - అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా దళిత సంఘాల నిరసన




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, కష్టకాలంలో పార్టీ బలోపేతం కోసం పని చేసిన ఎస్సీ నాయకులు, కార్యకర్తలను పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించడం... ఎస్సీ ప్రజలను వివక్షకు గురి చేయడమేనని జిల్లా దళిత సంఘాల నాయకులు విమర్శించారు. టిడిపిలో ఎస్సీ నాయకులకు జరుగుతున్న అన్యాయంను నిరసిస్తూ శనివారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా దళిత సంఘాల నాయకులు కెపి నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీల పై టిడిపి ప్రభుత్వం ఇబ్బందులు చేస్తుందని, పార్టీ వైఖరిని మార్చుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా అనంత నగరంలో టిడిపి ఎస్సీ సెల్ నాయకుడుగా బంగి నాగ టిడిపిలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తూ వైసిపి ప్రభుత్వంలో ఎస్సీలకు జరిగిన అన్యాయం పై చంద్రబాబు ఆదేశాల మేరకు ఎంతో చురుగ్గా పోరాడారన్నారు. చంద్రబాబు నాయుడు జైల్లో వేసినప్పుడు భువనేశ్వరి కన్నీళ్లతోటి బాధ వ్యక్తపరచడంతో... తట్టుకోలేని టిడిపి కార్యకర్త .. బండి నాగ పురుగుల మందు తాగి అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందారన్నారు. అయితే ఇప్పటికే ఆయనకు ఇబ్బందులు గురయ్యారు తప్ప న్యాయం జరగలేదన్నారు. నగరంలో మరో టిడిపి కార్యకర్త వెంకటేష్ పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు లేదని ఇటీవల నగరంలో జరిగిన అనంతపురం అర్బన్ నియోజకవర్గం మినీ మహానాడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడని... అతన్ని ఆస్పత్రికి తరలించారన్నారు. అసలు టిడిపి ఎస్సీలపై ఎందుకు ఇంత వివక్ష, అన్యాయం చేస్తుంటే... ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన టిడిపి కార్యకర్తలకు పరామర్శించి .... వారికి అన్ని విధాలా అండగా నిలిచి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఓబులరాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర, జై భీమ్ సేన రాష్ట్ర నాయకులు ఆకలేడు ఓబులేష్ ,ఎస్సీ ఎస్టీ సమైక్య రాష్ట్ర నాయకులు ముద్దుల చెరువు మల్లి, నల్లప్ప, రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# కట్టె కాలే వరకు పచ్చ కండువా మెడలోనే ఉంటుంది

**జిల్లా మినీ మహానాడులో పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** కట్టె కాలే వరకు పచ్చ కండువా నా మెడలోనే ఉంటుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. పుట్టపర్తిలో జరిగిన శ్రీసత్యసాయి జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో సహచర టీడీపీ నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీ పార్థసారథితో కలసి పాల్గొన్నారు. ధర్మవరం నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణకు పద్మభూషన్ అవార్డు వచ్చిన నేపథ్యంలో అభినందనలు తెలుపుతూ పెట్టిన తీర్మాణం బలపరిచే అవకాశం కల్పించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. పరిటాల రవికి ఆ రోజు ఎన్టీఆర్ ఏ విధంగా పచ్చ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారో.. అలాగే నాకు కూడా బాలక్రిష్ణ మొట్టమొదటి సారి కండువా వేశారన్నారు. పరిటాల రవి బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడిన ఆశయాలు నాకు ఏవిధంగా వారసత్వంగా వచ్చాయో.. పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు నందమూరి కుటుంబం నుంచి అదే వారసత్వంగా వచ్చాయన్నారు. చివరి వరకు ఈ కండువా నా మెడలోనే ఉంటుందని శ్రీరామ్ స్పష్టం చేశారు. ధర్మవరం నుంచి మినీ మహానాడు పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్యదర్శి డైరెక్టర్ కమతం కాటమయ్య, సంద రాఘవ, కొత్తపేట ఆది, చిగిచెర్లా రాఘవరెడ్డి, జింకల రాజన్న, బిట్టుకిస్త, ముచురామి కృష్ణ, రాళ్లపల్లి షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను బోధించే విధంగా చొరవ చూపాలి

**-ఎన్డీఏ కార్యాలయంలో ప్రైవేటు స్కూల్ యాజమాన్యాల సమావేశం**
**- పాల్గొన్న మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రైవేట్ పాఠశాలల్ల యాజమాన్యం ఫీజుల కోసం ఆరాటపడకుండా తగిన విధంగా విద్యాబోధన అందించి పిల్లల భావి తరానికి కృషి చేయాలని మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. శనివారం ధర్మవరంలోని ఎన్డీఏ కార్యాలయంలో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంతో మంత్రి ఆదేశాల మేరకు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు సమావేశాన్ని నిర్వహించారు. గత ప్రభుత్వంలో స్కూల స్థితిగతులను, కష్టాలను స్కూల్ యాజమాన్యం హరీష్ బాబుకి విన్నవించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ... విద్యార్థుల చదువు వారి భవిష్యత్తుకు దారి. విద్య వారి జీవితానికి స్ఫూర్తి దాయకం కావాలన్నారు. ఫీజుల విషయంలో నియంత్రణను పాటించాలని, ఫీజుల పట్టికను స్కూలు బయట వేయాలని, పేద విద్యార్థులకు అందుబాటులో ఫీజులు కల్పించాలని, సూచించారు. విద్యార్థులకు ఆట స్థలంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నదే మంత్రి ఆశయమని, ఆయన తెలిపారు. అంత ే కాకుండా విద్యార్థులు బస్సులో వస్తుంటారు, ఆ బస్సులు కండిషన్లో ఉండాలి! ఏవైనా ప్రమాదాలు జరిగితే వాటికి మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కార్యాలయ సిబ్బంది, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం మరియు హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీల హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు

**- సెంటర్‌ను ప్రారంబిస్తున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాలప్ప**




**ధర్మవరం మేజర్ న్యూస్:** ఏపీటీఎఫ్-257 ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాద్యాయ బదిలీల హెల్ప్ లైన్ సెంటర్‌ను స్థానిక ఎన్జీఓ హోంలో శనివారం ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌ను ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బీకే ముత్యాలప్ప ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి ఆన్‌లైన్ లో నమోదు, ఆన్‌లైన్‌లో నమోదు వచ్చే సమస్యను పరిష్కరించేందుకు ఈ హెల్ప్ లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంజరిగింది. ఈ హెల్ప్ లైన్ ఉదయం 10గంటల నుంచీ సాయంత్రం 8గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమలో ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, స్టేట్ కౌన్సిలర్ శ్రీనివాసులు, జిల్లా అడిటర్ నాగభూషణం, ధర్మవరం మండల అధ్యక్షులు ఈశ్వరయ్య, ప్రదానకార్యదర్శి శివానంద, పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు, సీనియర్ కార్యకర్తలు బయన్న, శంకర్ నారాయణ, వాసుకుమార్, హేమంత్కుమార్. గోపీనాధ్, శ్రీనివాసుల్ రెడ్డి, శివయ్య, లోకేష్ పాల్గొన్నారు.

## 90% సబ్సిడీతో వేరుశనగ ఇవ్వాలి

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని రైతులందరికీ వేరుశనగ కాయలు 90శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందజేయాలని ప్రజా సంఘ నాయకులు వినతి పత్రాన్ని సంబంధిత అధికారికి అందజేయడం జరిగింది. శనివారం ప్రభుత్వ రైతు భరోసా కేంద్రం వద్ద సిపిఎం మండల కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ అధ్యక్షతన వ్యవసా య కార్మిక సంఘం ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో రైతు భరోసా సిబ్బంది బాబావలి కి డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో ముందస్తుగా తగినంత వర్షాలు వస్తుండడంతో 90శాతం సబ్సిడీతో ఎకరాకు ఐదు బస్తాలు చొప్పున నాణ్యమైన విత్తనాలు, 90 సబ్సిడీ తో పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకొని రైతాంగ కూలీలను ఆదుకోవాలని బాబావలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు, సిపిఎం మాజీ వార్డ్ మెంబర్ వెంకటేశులు, కల్లు గీత కార్మిక సంఘం మండల నాయకులు రామకృష్ణ, సిపిఎం నాయకులు ఈడిగ నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బెస్త క్రిష్టప్ప, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు నాగభూషణ, రవి, చేనేత కార్మిక సంఘం మండల నాయకులు కుమ్మర కిష్టప్ప, కంచె శ్రీనివాసులు, నేసే నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.




## వైసీపీలోనే యువతకు ప్రాధాన్యత

**- మాజీ మంత్రి ఉషశ్రీ**
**-యువ రక్తంతో వైసిపి నూతన కమిటీలు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయిజిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలోని పట్టణంలో వివిధ పదవులను భర్తీ చేశారు. మాజి మంత్రి, సత్యసాయి జిల్లా వైసిపి అద్యక్షురాలు ఉషశ్రీ ఇందులో భాగంగా సోమందేపల్లికి చెందిన వడ్డి కులస్తుడు, వైసిపి యువ నాయకుడు వడ్డే ఆంజనేయులు కి పట్టణ బిసి సెల్ అద్యక్షుడిగా నియమించారు. పార్టి కోసం కష్టపడి జగనన్న కోసం పాటు పడాలని, ప్రతి వైసిపి కార్యకర్తకు అండగా ఉండాలని, రాబోయే ప్రతి ఎన్నికల్లో వైసిపి ప్రభంజనం చూపాలని నూతన కమిటి సభ్యులకు దిశా నిర్దేశం చేశారు.

## 5 వ సచివాలయానికి సామగ్రి అందజేత



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని 5వ వార్డు సచివాలయానికి 7వ వార్డు కు చెందిన ఆర్ఎస్ఎస్ కార్యకర్త వేల్పుల తులసీదాస్ సామాగ్రిని ఏర్పాటు. ఆయన తన సొంత ఖర్చు రూ. 5వేలు విలువ చేసే ఏ4 సైజు పేపర్ బాండిల్స్, ఫైల్ ర్యాకర్స్, పెన్నులు, నోట్బుక్స్, ప్యాడ్స్ తదితర సామాగ్రిని సచివాలయ సిబ్బందికి అందజేశారు. దీంతో సచివాలయ సిబ్బంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు.

## టీడీపీ కన్వీనర్ బాలకృష్ణ చౌదరికి ఘన సన్మానం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవిత ఆదేశాల మేరకు నూతనంగా ఏకగ్రీవంగా నియమించిన గుత్తా బాలకృష్ణ చౌదరి కి గోరంట్ల పట్టణంలోని టీడీపీ కార్యాలయం నందు ముస్లిం మైనార్టీలు ఘనంగా సత్కరించారు. పూల మాలలు వేసి, స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమారఖాన్ అజ్మతుల్లా, అమానుల్లా, రఫీక్, జహీర్, వాటర్ ప్లాంట్ కలీమ్ భాషా, సద్దామ్, సుభహాన్, దేశ్ ముఖ్ సలీం భాష, సైఫుల్లా, బాబావలి తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దుల బండిని ఢీకొన్న కారు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండ లంలోని బూదిలి వద్ద గల పాపిరెడ్డి పల్లి బస్ స్టాప్ సమీపంలో రోడ్డు దాటుతున్న మహిళలు తప్పించకు ఎదురుగా వెళుతున్న ఎద్దు ల బండిని కారు ఢీకొనడంతో పాపిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన వీధిరెడ్డిపల్లి నరసిం హప్ప అన్న వ్యక్తి తీవ్రంగా గాయపడటంతో పాటు ఒక ఎద్దుకు గాయా లు అయినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. కొత్తచె రువు వైపు నుండి బెంగళూరుకు వెళ్తున్న కారు ఎద్దుల బండినీ ఢీకొనడం జరిగిందన్నారు. వెంటనే గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజ కవర్గం రామగిరి మండలంలోని ముత్యా లమ్మ పల్లి లో గ్రామంలో ఎమ్మెల్యే పరిటాల సునీత సహకారంతో శనివారం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో మండల వ్యాప్తంగా 139 మంది పరీక్షలు చేయించుకోవడం జరి గింది అని డాక్టర్ రామ్మోహన్ చౌదరి తెలి యజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పేద ప్రజలకు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఎన్నోసార్లు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయకమని ఈ సందర్భంగా ప్రజలు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు, కాంత స్వామి ముత్యాలంపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై యూటర్న్ సౌకర్యం కల్పించాలి

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని కోరేవాండ్లపల్లి క్రాస్ వద్ద గల మలసముద్రం, జక్క సముద్రం గ్రామాలకు వెళ్ళేందుకు యూటర్న్ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులతో పాటు మలసముద్రం పంచాయతీ ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. కదిరి - హిందూపురం కు 112 ప్రధాన రహదారి ని నిర్మిస్తున్నారని ఎక్కడ గ్రామాల వద్ద యూటర్న్ లేకపోవడంతో ప్రజలు ప్రయాణికులు కిలోమీటర్ల దూరం వెళ్లి యూటర్న్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. హైవే అధికారులు వెంటనే స్పందించి గోరంట్ల నుంచి జక్కసముద్రం వరకు ప్రభుత్వ బస్సు సౌకర్యం కూడా కలదనీ, కోరేవాండ్లపల్లి నుంచి మలసముద్రం, జక్కసముద్రం, గుంటిపల్లి, గుంటిపల్లి తండా, కొలింపల్లి, కొలింపల్లి తండా ఊర్ల ప్రజలు వెళ్ళడానికి చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. గౌనివారిపల్లి దెగ్గర నుండి వెళ్ళడానికి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు.

## మురడి అంజన్నకు ప్రత్యేక పూజలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఈ సందర్భంగా స్వామివారి ఉదయం నుంచి సుప్రభాత సేవతో మొదలుకొని కుంకుమార్చన, ఆకు పూజ, విశేష పుష్పాలంకరణ , మహా మంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, అర్చక సమైక్యమండలి సభ్యుడు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు.. అనంతరం స్వామి వారికీ భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు

## గిరిజన గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లాలోని గొల్లల దొడ్డి గిరిజన గురుకుల బాలుర కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపిసి, సీఈసీ గ్రూపులలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయులు, గొల్లల దొడ్డి గురుకుల కళాశాల ప్రిన్సిపల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులని, ఆసక్తి కలిగిన గిరిజన విద్యార్థులు ప్రవేశ ల కోసం సెల్ నెం: 9885369079, 8978239363, 8341603090కు సంప్రదించాలని తెలిపారు.

## యోగాతో మానసిక ఒత్తిడి దూరం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ యోగాను అలవర్చు కుంటే తద్వారా మాన సిక ఒత్తిడి దూరం అవుతుందని తాహ సిల్దార్ అనంత చారి తెలిపారు. యోగా ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక జడ్పీహెచ్ పాఠశాలలో యోగ, కార్యక్రమంలో శనివారం రెవెన్యూ సిబ్బంది ఇతర అధి కారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ద్వారా ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని అందరూ యోగాను తప్పని సరిగా ప్రతిరోజు జీవితంలో భాగం చేసుకోవాలని తెలి పారు. యోగా వల్ల మానసిక ఒత్తిడి దూరమవుతుందని, ఆరోగ్యం చక్కగా ఉంటుందని తెలిపా రు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## యోగా చేస్తే సమస్యలన్నీ దూరం : ఆర్డీవో



బుక్కపట్నం మేజర్ న్యూస్ : యోగ ఆరోగ్యానికి చాలా మంచిది. దీన్ని చేయ డం వల్ల చాలా సమస్యలు దూరం ప్రతి రోజు యోగా చేస్తే శరీరానికి మనసుకు చాలా మంచిది. ఇది శరీరానికి బలంగా చేయడమే కాకుండా చాలా సమస్యలు దూరం చేస్తాయి యోగాతో మనసుకు ఆనందం కలుగుతుంది ఇది శరీరాన్ని బలంగా చేయడమే కాకుండా అనేక సమస్యలను దూరం చేస్తుంది. అందులో భాగంగానే శనివారం యోగాంధ్ర దేను మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుల ఉన్నత పాఠశాల నందు యోగ కార్యక్రమాన్ని ఆర్డిఓ సువర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మండలం పరిధిలోని ఉద్యోగస్తులు మరియు ప్రజల ఆధ్వర్యంలో యోగాంధ్ర దేని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ తాసిల్దార్ షాబుద్దీన్, ఎంఈఓ గోపాల్ నాయక్, ఎంపీడీవో శ్రీనివాసులు తదితర ఉద్యోగులు , ప్రజలు పాల్గొని యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఆపరేషన్ సింధూర్ జవాన్‌కు ఘన స్వాగతం

తాడిపత్రి మేజర్ న్యూస్: ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తి చేసుకొని జవాన్ పొలిమేర రమాకాంత్ రెడ్డి తన స్వగ్రామం తాడిపత్రి మండల పరిధిలోని పులి పొద్దుటూరు గ్రామానికి శనివారం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు తన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు బ్యాండ్ బాజాలు, బాణసంచాలు తో ఘన స్వాగతం పలికారు. అనంతరం జవాన్ ను ఘనంగా సన్మానించారు.



# ఎస్సీ, ఎస్టీ టీచర్లకు బదిలీ అవకాశం కల్పించాలి

### – జిల్లా విద్యాశాఖ అధికారికి ఎంఈఎఫ్ నాయకుల విజ్ఞప్తి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా ఎస్ జి టీచర్లుగా పని చేస్తూ ఇన్ సర్వీస్ లో ఆన్ డ్యూటీ సౌకర్యంతో బీఈడీ కోర్సు చేస్తున్న ఎస్సీ ,ఎస్టీ ఉపాధ్యాయులకు 2025 టీచర్ల బదిలీ అవకాశాన్ని కల్పించాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య( ఎంఈఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ మాట్లాడుతూ ప్రస్తుత టీచర్ల బదిలీల్లో 2023బి 25 బీఈడీ బ్యాచ్ కి సంబంధించిన ఇన్ సర్వీస్ టీచర్లకు మాత్రమే బదిలీ కోరుకునే అవకాశాన్ని కల్పించారని, 2024-26 బ్యాచ్ కు చెందిన టీచర్లకు కల్పించకపోవడం తీవ్ర అన్యాయమని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో 2016 నుండి గత తొమ్మిది సంవత్సరాలుగా ఎంతోమంది ఎస్ జి టీచర్లు విధులు నిర్వహించి.. ప్రస్తుతం సొంత ప్రాంతాలకు బదిలీ పై వెళ్లాలని ఆలోచనలో ఉన్నారని... ప్రస్తుతం బదిలీ అవకాశం కల్పించకపోవడం వల్ల ఎస్సీ ఎస్టీ టీచర్లకు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఒకవేళ 2025 టీచర్ల బదిలీల కౌన్సిలింగ్ లో ఇన్ సర్వీస్ టీచర్ల స్థానాలను ఖాళీగా చూపిస్తారని, బదిలీ అవకాశం కల్పించరని సమాచారం ముందే ఉంటే... అసలు బీఈడీ కోర్స్ చేసేవాళ్లే కాదని ఎస్ జి టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. 1977 నుంచి గత 40 సంవత్సరాలుగా ఇన్ సర్వీస్ టీచర్లకు కల్పిస్తున్న ఆన్ డ్యూటీ సౌకర్యాన్ని ప్రస్తుత ప్రభుత్వం నీరు కార్చినట్లు అవుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుత టీచర్ల బదిలీలోనే 2024 - 26 బ్యాచ్ ఎస్సీ ,ఎస్టీ టీచర్లకు కూడా తప్పనిసరిగా బదిలీ కోరుకునే అవకాశాన్ని కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జిల్లా ట్రెజరర్ డి.పుల్లన్న, ఇన్ సర్వీస్ బీఈడీ కోర్సు ఎస్సీ, ఎస్టీ టీచర్లు పాల్గొన్నారు.

# సిఐటియు అనుబంధ మున్సిపల్ యూనియన్ నూతన నగర కమిటీ ఎన్నిక



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థలో పనిచేస్తున్న సిఐటియు అనుబంధ మున్సిపల్ యూనియన్ నగర మహాసభ నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రామిరెడ్డి, నగర రెండు కమిటీల అధ్యక్ష కార్యదర్శులు ఎన్టీఆర్. శీనా, వెంకట నారాయణ, గురురాజా, ముర్తుజ, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణ, జిల్లా అధ్యక్షులు ఏటీఎం.నాగరాజు, కోశాధికారి బత్తల. ఆదినారాయణ, హాజరై నూతన మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్షులు గోపాల్, ప్రధాన కార్యదర్శిగా సాకే.తిరుమలేష్, కోశాధికారి లక్ష్మీనరసమ్మ , ఉపాధ్యక్షులు సాకే.లక్ష్మీనారాయణ, కే.నారాయణ, కోనప్ప, హిమంబి, రాఘవేంద్ర ప్రసాద్, సహాయ కార్యదర్శులు బండారు. ఎర్రి స్వామి, శేషేంద్ర కుమార్, పెన్నోబిలెసు, మంత్రి. వరలక్ష్మి, జయరాం, కమిటీ సభ్యులుగా నాగేంద్ర, కుల్లాయప్ప,మరియమ్మ, నాగలక్ష్మి, నల్లప్ప, భవాని, గీతమ్మ, అరుణమ్మ, కళావతి, నాగేంద్ర,నారాయణస్వామి, కుమార్, రవి,రాధమ్మ, హరిప్రసాద్, టీసీ. లక్ష్మీదేవి, పూర్ణమ్మ, ప్రభాకర్,పెద్దన్న లను కార్మికుల సమక్షంలో ఏకాభిప్రాయంతో అందరూ ఎన్నుకోవడం జరిగింది. సిఐటియు నాయకులు రామిరెడ్డి, వెంకటనారాయణ, ముర్తుజా, ఎన్టీఆర్. శీనా మాట్లాడుతూ మున్సిపల్ యూనియన్ పోరాటాలకు సిఐటియు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కార్మికులందరూ పోరాటాలకు సహకరించి తమ హక్కులను సాధించుకోవడానికి కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. మున్సిపల్ యూనియన్ నూతన అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారి మాట్లాడుతూ నూతన కమిటీలో తమకి అధ్యక్ష కార్యద ర్శులుగా కోశాధికారిగా అవకాశం కల్పించినందుకు కార్మికులందరికీ ధన్యవాదాలు తెలియజేసి భవిష్యత్తులో మున్సిపల్ కార్మికుల సమస్యల పోరాటం కోసం జరిగే కార్యక్రమాలకి కార్మికులందరూ విరిగా పాల్గొని జయప్రదం చేయాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో టిడిపి ఎస్సీ కార్యకర్తలను విస్మరిస్తారా?

### – చంద్రబాబు జైల్లో పెడితే తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించిన బండి నాగకు న్యాయం చేయాలి

### – అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా దళిత సంఘాల నిరసన




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, కష్టకాలంలో పార్టీ బలోపేతం కోసం పని చేసిన ఎస్సీ నాయకులు, కార్యకర్తలను పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించడం... ఎస్సీ ప్రజలను వివక్షకు గురి చేయడమేనని జిల్లా దళిత సంఘాల నాయకులు విమర్శించారు. టిడిపిలో ఎస్సీ నాయకులకు జరుగుతున్న అన్యాయంను నిరసిస్తూ శనివారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా దళిత సంఘాల నాయకులు కెపి నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీల పై టిడిపి ప్రభుత్వం ఇబ్బందులు చేస్తుందని, పార్టీ వైఖరిని మార్చుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా అనంత నగరంలో టిడిపి ఎస్సీ సెల్ నాయకుడుగా బంగి నాగ టిడిపిలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తూ వైసిపి ప్రభుత్వంలో ఎస్సీలకు జరిగిన అన్యాయం పై చంద్రబాబు ఆదేశాల మేరకు ఎంతో చురుగ్గా పోరాడారన్నారు. చంద్రబాబు నాయుడు జైల్లో వేసినప్పుడు భువనేశ్వరి కన్నీళ్లతోటి బాధ వ్యక్తపరచడంతో... తట్టుకోలేని టిడిపి కార్యకర్త .. బండి నాగ పురుగుల మందు తాగి అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందారన్నారు. అయితే ఇప్పటికే ఆయనకు ఇబ్బందులు గురయ్యారు తప్ప న్యాయం జరగలేదన్నారు. నగరంలో మరో టిడిపి కార్యకర్త వెంకటేష్ పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు లేదని ఇటీవల నగరంలో జరిగిన అనంతపురం అర్బన్ నియోజకవర్గం మినీ మహానాడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడని... అతన్ని ఆస్పత్రికి తరలించారన్నారు. అసలు టిడిపి ఎస్సీలపై ఎందుకు ఇంత వివక్ష, అన్యాయం చేస్తుంటే... ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన టిడిపి కార్యకర్తలకు పరామర్శించి .... వారికి అన్ని విధాలా అండగా నిలిచి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఓబులరాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర, జై భీమ్ సేన రాష్ట్ర నాయకులు ఆకలేడు ఓబులేష్ ,ఎస్సీ ఎస్టీ సమైక్య రాష్ట్ర నాయకులు ముద్దుల చెరువు మల్లి, నల్లప్ప, రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మండలాధికారులకు బిట్ కాయిన్స్ బంధాలు!!

## – అక్రమ సొమ్ము 'బి'ట్ 'బి'ట్‌లోకి పెట్టుబడులుగా..

- సైబర్ నేరాలపై సీరియస్‌గా జిల్లా ఎస్పీ- ఎటూపాలు పోక అంతర్మథనంలో బాధితులు
- ప్రభుత్వ అధికారులే వారిధిగా పెట్రేగిపోతున్న మోసాలు

**అనంతపురం, మేజర్ న్యూస్( నెట్వర్క్):** సైబర్ మోసాల్లో ఇది కూడా ఓ అతిపెద్ద మోసం. ప్రభుత్వ అనుమతులు లేని ఆ సంస్థల్లో అక్రమ సొమ్మును కాయిన్స్ రూపంలో పెట్టుబడి పెట్టడం నేరం. అది కూడా మన దేశానికి ఎటువంటి సంబంధం లేని విదేశీ సంస్థల్లో బి'ట్.. బి'ట్ గా పలు రకాల పేర్లతో ఆ విదేశీ సంస్థలు ఆహ్వానించడం అందుకు మనదేశంలోని కొందరు అక్రమ ఆర్థిక ఆశపరులు వంతపడడంపై సర్వత్ర బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఒక్కో సంస్థ ఒక్కో రీతిలో దోపిడీ మా వద్ద ఒక్కసారి రూ, 20వేలు కడితే ప్రతిరోజు రూ, 700 మీ ఖాతాలో జమవుతుందనీ ఒకరు. ఇందులోను సభ్యులను చేర్చే కొద్దీ మంచి మంచి ఆఫర్లు ఇస్తామంటూ మాయ చేస్తుంటే. మరొకరు తమ సంస్థలోని ఆ బి'ట్ కాయిన్స్ ను కొనండి రెట్టింపుకు అమ్ముకోండి అంటూ లక్షలు లక్షలు కాదు కోట్లలోనే వారి తాత్కాలిక సంస్థలు అయినా విదేశీ సంస్థల్లో పెట్టుబడులను మాయ మాటలతో కొందరు ప్రభుత్వ ఉద్యోగులనే వారధిగా చేసుకొని వ్యవహారాలు నడుపుతున్నారనీ తెలుస్తుంది. మండలాధికారులకు బి'ట్ కాయిన్ బంధాలు




అవును మీరు వింటుంది వాస్తవమే. మండలానికి ఆదర్శంగా ఉండాల్సిన ఆ మండల అధికారులే. వారి భర్తలను, రక్త బంధాన్ని బి'ట్ బి'ట్ గా అక్రమసొమ్ము ను బిట్ కాయిన్స్ రూపంలో దాచుతున్నారని తెలిసింది. వీరు అక్రమ సొమ్మును దాచడమే కాకుండా వారి అధికారాన్ని అడ్డం పెట్టుకొని పలు నగరాల్లోని ప్రముఖులను ఆర్థికంగా బలంగా ఉన్న వారిని సైతం ప్రలోభాలకు గురి చేసి అందులో పెట్టుబడులు పెట్టిస్తున్నారని తెలిసింది. వీరి కారణంగా ఎందరో మోసపోతున్నారని, మోసపోయిన ఆ బాధితులు తమ గోడు ఎవరితో చెప్పుకోవాలో అంతుపటక తలలు పట్టుకుంటున్నారని తెలిసింది. ప్రస్తుతం ఆ బాధితుల పరిస్థితి ముందు గొయ్యి వెనుక నుయ్యి అన్నట్లుగా తయారైందని,






బిట్ కాయిన్స్ వ్యాపారాన్ని పలువురికి వివరిస్తున్న ఓ మండలాధికారి భర్త

మోసపోతే తప్ప ఇది తప్పని వారికి తెలియక, ఒకవేళ పోలీస్ సిబ్బందికి తమ గోడు చెప్పుకుందామన్న అందులో పెట్టుబడులు మిమ్మల్ని ఎవరు పెట్టమన్నారని తమపైనే కేసులు పెట్టే అవకాశం కూడా లేకపోలేదు అన్నట్లుగా బాధితులు ఆలోచనలో ఉన్నారు. ఈ బిట్ కాయిన్స్ లో అనధికారిక పెట్టుబడులకు సంబంధించి ఇదివరకే మేజర్ న్యూస్ ఓ మండల అధికారిని వివరణ కోరగా ఇది తమ వ్యక్తిగతమని, తమ భర్త, బంధువులు పెట్టుబడులు పెడితే తాము అందుకు ఏ విధంగా బాధ్యులు అవుతామని చెబుతూనే ఈ సైబర్ నేరాన్ని ప్రోత్సహించడం పలు అనుమానాలు తావిచ్చేలా ఉంది.ఎస్పీ పిలుపు కోసం బాధితులు ఎదురుచూపు.. పలు రకాల బిట్ కాయిన్స్ సంస్థల్లో పెట్టుబడులు పెట్టి ఎంతోమంది మోసపోయారు. అయితే వారందరి ముందు ఉన్న ఒకే ఒక ఆశ వారికి జరిగిన అన్యాయాన్ని చెప్పుకోవడానికి జిల్లా ఎస్పీ దొరవారు ఓ అవకాశం కల్పించకపోతారా, ఈ నేరాలపై ఆయన ఒక పిలుపునిస్తే తామంతా వచ్చి చెప్పుకోలేకపోతమా దీని ద్వారా ప్రభుత్వానికి కూడా ఒకంత లాభాలు చేకూర్చినట్లు అవుతుంది అన్నట్లుగా ఆ బాధితులు తమ గోడు వెళ్లబుచ్చుకుంటున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
శింగనమల ఇంచార్జి, శింగనమల,
నార్పల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం,
యల్లనూరు, పుట్లూరు

## ఎస్కెయులో యోగా కార్యక్రమం

– పాల్గొన్న వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ బి.అనిత



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ యోగ దినోత్సవం (జూన్ 21 ,2025 .)కార్యక్రమం లో భాగంగా "యోగాంధ్ర " మాసోత్సవం కార్యక్రమం నాల్గవ రోజు అనంతపురం నందు శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలం నందు యోగ కార్యక్రమం ఉదయం 7గంటల నుండి 8 గంటల వరకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ బి అనిత ,జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి , యోగాంధ్ర కార్యక్రమం జిల్లా నోడల్ అధికారి డా ఈ బి దేవి ఇరువురు యోగ యొక్క ప్రాముఖ్యత గూర్చి యోగ లో పాల్గొన్న వారికి తెలియపరిచారు యోగ ద్వారా అనేక రకాల జబ్బులను ముందుగానే నివారించుకోవడం జరుగుతుందని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా యోగ చేసుకోవాలని దీని వలన మానసిక శారీరక ఆరోగ్యం పొందడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రెక్టర్ ప్రొఫెసర్ జి వెంకట నాయుడు , రిజిస్టర్ రమేష్ బాబు, స్పోర్ట్స్ బోర్డు సెక్రెటరీ బి జెస్సీ ,కళాశాల ప్రిన్సిపాల్స్ ,బోధన బోధనేతర సిబ్బంది ,ఆయుష్ జిల్లా అధికారి , డా రామ్ కుమార్ , యోగ మాస్టర్లు గురురాజరావు , కృష్ణవేణి ,డెమో త్యాగరాజ్ , ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ , జిల్లా స్పోర్ట్స్ అధికారి అనిల్ మొదలగువారు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో

# విశ్రాంతి ధామం నిర్మాణానికి శ్రీకారం

- రూ.75 లక్షల ఎంపీ నిధులతో విశ్రాంతి ధామం ఏర్పాటు
- కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం రూ.75 లక్షల ఎంపీ నిధులతో విశ్రాంతి ధామం నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ%ా% "గతంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తో కలిసి ఆసుపత్రిని సందర్శించిన సమయంలో, 500 పడకల ఆసుపత్రిలో రోగుల రద్దీ ఎక్కువగా ఉండే సందర్భాల్లో, వారితో వచ్చే సహాయకుల కోసం సరైన విశ్రాంతి ప్రాంతం లేకపోవడం గమనించాం.

చెట్ల క్రింద ఆసుపత్రి వెలుపలే వారు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉంది. దీంతో ఆసుపత్రి కమిటీ సమావేశం లో ఈ విషయంపై చర్చించి, వారి కోసం ప్రత్యేకంగా విశ్రాంతి భవనాన్ని నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నాం. ఆ నేపథ్యంలోనే ఈరోజు ఎంపీ ల్యాడ్స్ నిధుల నుండి రూ.75 లక్షల వ్యయంతో విశ్రాంతి



భవనం నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం చేపట్టాం. మొదటి దశలో భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక హాల్ పురుషులకు, మరొకటి మహిళలకు విడిగా ఏర్పాటు చేస్తున్నాం. రోగుల సహాయకులకు అవసరమైన సౌకర్యాలను కల్పించటం మనందరి బాధ్యత. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిని కూడా ఈ విషయంపై కోరాము. అనంతపురం జిల్లాలో ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మించబడుతున్న ఇదే మొదటి విశ్రాంతి భవనం. ఇది దేశంలో మోడల్‌గా నిలవాలి. కేంద్ర ప్రభుత్వం దీన్ని చొరవగా తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి భవనాలను నిర్మించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను" అని తెలిపారు. ఎంపీ నిధులతో నిర్మిస్తున్నందుకు ఎంపీ అంబికాకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. 560 పడకల ఆసుపత్రిలో 1,200 మందికి చికిత్సలు అందుతున్నాయని, 2,500 మంది అవుట్ పేషెంట్లు వస్తున్నారని, అందుకే 1200 పడకల ఆసుపత్రికి మార్చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కోరామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు ఈ విశ్రాంతి ధామమ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇది పూర్తైన తర్వాత ముంబై తరహాలో డార్మెట్రీ కూడా నిర్మిస్తామన్నారు. నామమాత్రపు ఛార్జీలతో రోగుల అటెండర్లు ఉండేలా చూస్తామని, కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అహుడా చైర్మన్ టి.సి. వరుణ్, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.